Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 5] AMARAVATI, SATURDAY, 18th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 14th 8March, 2023.

### L. A. Bill No. 5 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (ANDHRA AREA) INAMS (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) ACT, 1956.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This Act may be called the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Act, 2023. Short Title and Commencement.

(2) It shall come into force as such date as the State Government may, by Notification, appointment.

2. In the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) Act, 1956 (herein after referred to as the Principal Act), in clause (j), in section 2, the following shall be omitted, namely, - Amendment of Section 2. Act 37 of 1956.

"and includes a Deputy Tahsildar in-charge of the taluk or Sub taluk in which the inam lands are situated and an Officer of the Revenue Department not lower rank than a Deputy Tahsildar empowered by the Government in this behalf.".

Amendment of Section 4.

3. In the Principal act, in section 4,-

(i) in clause (b) of sub-section (2), for the words "the Inamdar shall be entitled to a ryotwari Patta in respect of that land", the words, "the said land shall stand transferred to the Government and vest in them free of all encumbrances", shall be substituted.

(ii) the following proviso shall be added to clause (b) of sub-section (2),-

"Provided further that if any present enjoyer or their legal predecessors, have been in possession of the said land for twelve years or more as on date of notification of this amendment, and have purchased the same in good faith through a registered document, shall be granted a ryotwari patta in respect of the said land, following the procedure prescribed by the Government from time to time.".

## STATEMENT OF OBJECTS AND REASONS

During the re-survey work, it has been brought to the notice that the settlement of Inam lands as required under the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) Act, 1956 has not taken place. As a result .the public are suffering. As per the provisions of the Act, in the cases where the Inam land has a tenant and then the rights of the Inamdar and the Tenant are entitled to a share in the ratio of 1/3 and 2/3 respectively.

However, as per Sec 4 (2) (b) of Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) Act, 1956, in cases where there is no tenant the Inamdar is entitled for the entire share of land. It is seen that this provision is not in true spirit of the Act. The Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) Act, 1956 is intended to protect the rights of the tenants and in case there are no tenants for any inam land, if the share of the tenant is to vest in the Inamdar, it is nothing but benefitting the Inamdar vis-a-vis other Inamdars who have tenants. This provision is against the principles of Natural Justice.

The non-existence of Tenant should never be to the benefit of the Inamdar and such lands should vest in Government in the larger public interest.

The bill seeks to give effect to the above decision.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (2) of the Bill authorize the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such, the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill, 2023, after it is passed by the State Legislature, may be reserved by the Governor for the consideration and assent of the President under article 31 -A of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 18వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 5వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఇనాముల (రద్దు మరియు రైత్వారీలోనికి మార్పిడి) చట్టము, 1956ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఇనాముల (రద్దు మరియు రైత్వారీలోనికి మార్పిడి) (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

1956లోని 37వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఇనాముల (రద్దు మరియు రైత్వారీలోనికి మార్పిడి) చట్టము, 1956 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (జె)లో ఈ క్రింది దానిని వదిలివేయవలెను, అదేదనగా,-

"మరియు, ఇనాము భూములు ఉన్న తాలూకా లేదా సబ్ తాలూకాకు ఇన్‌ఛార్జిగా ఉన్న డిప్యూటీ తహశీల్దారు మరియు ఇందుకోసం ప్రభుత్వముచే అధికారమీయబడిన డిప్యూటీ తహశీల్దారు హోదాకు తక్కువ కాకుండా రెవెన్యూ శాఖకు చెందిన ఒక అధికారి చేరివుందురు.".

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (బి)లో "ఆ భూమికి సంబంధించి రైత్వారీ పట్టాకు ఇనాందారు హక్కును కలిగివుండవలెను" అను పదములకు బదులుగా "సదరు భూమి ప్రభుత్వమునకు బదిలీ కావలెను మరియు తాకట్టు రుణభారములు లేకుండా వారికి నిహితమగును" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి)కి ఈ క్రింది వినాయింపును చేర్చవలెను,-

"అంతేకాకుండా ఇంకనూ ఎవరేని ప్రస్తుత అనుభవదారు లేదా వారి చట్టబద్ధ పూర్వవర్తులు, ఈ సవరణ అధిసూచన తేదీ నాటికి పన్నెండు సంవత్సరములు లేక అంతకు పైబడి సదరు భూమి యాజమాన్యమును కలిగియున్నయెడల, మరియు ఒక రిజిస్టరైన దస్తావేజు ద్వారా సద్భావముతో దానిని కొనుగోలు చేసియున్నయెడల, ఆయా సమయములలో ప్రభుత్వముచే విహితపరచబడునట్టి కార్యవిధానము ననుసరించి సదరు భూమికి సంబంధించి రైత్వారీ పట్టాను మంజూరు చేయవలెను.".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఇనాముల (రద్దు మరియు రైత్వారీలోనికి మార్పిడి) చట్టము, 1956 క్రింద రీ-సర్వే పని జరుగు సమయములో అవసరమైన మేరకు ఇనాము భూముల పరిష్కారం జరుగలేదని గమనించడమైనది. ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చట్టములోని నిబంధనల ప్రకారం, ఇనాము భూములకు కౌలుదారు ఉన్నపుడు, ఇనాముదారు మరియు కౌలుదారు హక్కులు వరుసగా 1/3 మరియు 2/3 దామాషాలో వాటాకు అర్హత కలిగివున్నాయి.

అయితే, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఇనాముల (రద్దు మరియు రైత్వారీలోనికి మార్పిడి) చట్టము, 1956లోని 4(2)(బి) పరిచ్ఛేదము ప్రకారం, కౌలుదారులేని సందర్భాలలో ఇనాముదారు భూమి మొత్తం వాటాకు అర్హత కలిగివుందురు. ఈ నిబంధన చట్టము వాస్తవ స్ఫూర్తికి అనుకూలంగా లేదు. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఇనాముల (రద్దు మరియు రైత్వారీలోనికి మార్పిడి) చట్టము, 1956 కౌలుదారుల హక్కులను పరిరక్షించడానికి ఉద్దేశించినది మరియు ఏదేని ఇనాము భూమికి కౌలుదారు ఎవరూ లేనపుడు, కౌలుదారు వాటా ఇనాముదారుకు నిహితము చేయవలసి ఉన్నచో, అది కౌలుదారులను కలిగివున్న ఇనాముదారుకు, ముఖాముఖిగా ఇతర ఇనాముదారులకు లబ్ధిని చేకూర్చినట్టే అవుతుంది. ఈ నిబంధన సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉంది.

కౌలుదారు లేకపోవడం అనేది ఇనాముదారుకు ప్రయోజనం చేయడం కాకూడదు. అందుచేత అధిక ప్రజా ప్రయోజనం దృష్ట్యా అట్టి భూములు ప్రభుత్వానికి సంక్రమించవలెను.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఇనాముల (రద్దు మరియు రైత్వారీలోనికి మార్పిడి) (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, గవర్నరు, భారత సంవిధానము యొక్క 31-ఏ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము ప్రత్యేకించవలెను.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.